

పూనూరులో భోగిమంటలు వేస్తున్న యువతులు



కొత్తపేటలోని అపార్ట్‌మెంట్ వద్ద భోగి మంటలు వేస్తున్న ప్రజలు



పేరాలలో భోగి మంటలు వేస్తున్న యువకులు

● ప్రతి ఇంటా సంక్రాంతి సంబరాలు

సాక్షి నెట్‌వర్క్: తెలుగువారికి రైతులకు ఎంతో ముఖ్యమైన సంప్రదాయ పండుగ సంక్రాంతి. మొదటి రోజు భోగి పండుగను చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే పిల్లలకు తలంటి స్నానాలు చేయించి కొత్త బట్టలు వేసి భోగి పండ్లు పోశారు. అనంతరం పెద్దలు పాటలు పాడి ఆశీర్వదించారు. స్త్రీలు బొమ్మల కొలువులు నిర్వహించారు. పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన కొత్త అల్లుళ్లు, కూతుళ్లు, బంధువులతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.



చినగంజాంలో ప్రధాన వీధుల్లో భోగిమంటలు వేస్తున్న ప్రజలు



చీరాల: భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత దంపతులు



అద్దంకిలోని రేణింగవరం రోడ్డులో వేస్తున్న భోగి మంటలు

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

పర్చూరు: అన్నంభొట్లవారిపాలెం గ్రామంలో గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 35వ జాతీయస్థాయి బండలాగు ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి జరిగిన పాలపళ్ల విభాగంలో పల్నాడు జిల్లా, నాదెండ్ల కు చెందిన నల్లమోతు వేణుగోపాలరావు కోడెలు కంబైన్డుగా గుంటూరు జిల్లా కాకుమాను మండలం, పెద్దివారిపాలేనికి చెందిన చెన్నుపాటి శేషయ్య ఎడ్ల జత 5292 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఎం పోతురాజు యాదవ్ కోడెలు 4666.5 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతి, బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం సజ్జాపురానికి చెందిన జీ వీరమ్మ కోడెలు కంబైన్డుగా పాత మల్లాయపాలేనికి చెందిన పుల్లగూర యోహాన్ ఎడ్లజత 4500 అడుగుల దూరం లాగి తృతీయ బహుమతి గెలుచుకున్నాయి.

బైక్ నుంచి జారిపడి డెలివరీ బాయ్‌కి గాయాలు

బల్లికురవ: బైకు నుంచి జారిపడి ఫుడ్ డెలివరీ చేసే బాయ్ తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ ఘటన శనివారం మండలంలోని మేదరమెట్ల–నార్కెట్‌పల్లి నామ్ రహదారిలోని కొప్పరపాడు గ్రామంలోని చర్చి ఎదురుగా జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. సూరేపల్లి గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ ఫుడ్ డెలివరీ చేసేందుకు వెళ్తుండగా బైకు నుంచి జారిపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వటంతో చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు దాటుతున్న మహిళకు గాయాలు

మార్టూరు: రోడ్డు దాటుతున్న మహిళను కారు ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. ఈఘటన కోనంకి జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగింది. 108 సిబ్బంది వివరాల మేరకు.. కోనంకి ఎస్సీ కాలనీకి చెందిన కే మేరిమ్మ పొలం నుంచి గడ్డిమోపుతో ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతోంది. ఈక్రమంలో వేగంగా వచ్చిన కారు ఢీకొట్టి వెళ్లింది. ప్రమాదంలో గాయపడిన మేరిమ్మను 108 సిబ్బంది చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



దగ్గుబాడు గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్



జెడ్పీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆమంచి

● గ్రామస్తులతో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

కారంచేడు: గ్రామస్తుల తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శనివారం ఆయన మొదటిసారిగా మండలంలోని దగ్గుబాడు గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సమయంలో అక్కడకు వచ్చిన మహిళలు తాగునీటి చెరువు సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన అక్కడున్న స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. త్వరలోనే ఈ సమస్యకు ఒక పరిష్కారం తీసుకుంటామని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామ్‌ప్రసాద్, మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, అడపా సుధాకర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, గోపతోటి బాబూరావు, గేరా సురేష్, చుండి రాము, దగ్గుబాటి రామకృష్ణ, గేరా మాణిక్యరావు, తోకల కృష్ణమోహన్, యార్లగడ్డ పాపారావు, చల్లా సుబ్బారెడ్డి, ముల్లా మక్బుల్‌జానీ, షేక్ మౌలాలీ, ముల్లా ఆలీ, సుహాసినీ, నాయబ్ రసూల్, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ముల్లా షుక్కూర్ (57) గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆమంచి ఆయన మృతదేహానికి నివాళులర్పించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

జెడ్పీటీసీ కుటుంబ సభ్యులకు పరామర్శ..

పర్చూరు: ఇటీవల మృతి చెందిన జెడ్పీటీసీ కొల్లా గంగాభవాని కుటుంబ సభ్యులను నాగులపాలెం గ్రామంలో ఆమంచి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కన్వీనర్ కఠారి అప్పారావు తల్లి కఠారి సీతారావమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కొల్లావారిపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన కొల్లా అనురాధ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన గద్దె ఏసుదాసు మృతి చెందగా ఆయన భౌతికకాయన్ని ఆమంచి సందర్శించి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పర్చూరు మండల కన్వీనరు కఠారి అప్పారావు, ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్‌బాబు, నాగులపాలెం ఎంపీటీసీ సరోజిని, కారంచేడు మండల కన్వీనరు దండా చౌదరి, వైఎస్సార్ సీపీ నాయకులు దగ్గుబాటి రామకృష్ణ, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, నాయకులు తోకల కృష్ణమోహన్, ముప్పాళ్ల రాఘవయ్య, కె.నాగేశ్వరరావు, తులసీ నాగమణి, యద్దనపూడి హరిప్రసాద్, ఆర్. ఆంజనేయులు, ఒగ్గిశెట్టి శివనాగప్రసాద్, తులసీ శివనాగేశ్వరరావు, ఆకుల హేమంత్, కొల్లా శ్రీహరి, కోట శ్రీనివాసరావు, మల్లా శ్రీనివాసరావు, కంచెనపల్లి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పందేపు పోటీలు సంప్రదాయాలకు ప్రతీక

● రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా స్థాయిలో పొట్టేళ్ల పందెపు పోటీలు నిర్వహించి బహుమతులు అందించటం అభినందనీయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం మండలంలోని పాతమల్లాయపాలెం గ్రామంలో పోటీలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 39 పొటేళ్లు తలబడ్డాయి. మొదటి బహుమతిని చావల మణికంఠ (ఓబన్నపాలెం) రూ. 20 వేలు కైవసం చేసుకోగా కృష్ణ చైతన్య బహుమతి దాత మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. రూ. 15 వేలు రెండో బహుమతి కొండారెడ్డి కోటిరెడ్డి (సంతమాగులూరు) కైవసం చేసుకోగా దాత గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్దపాటి శంకర్ చేతుల మీదుగా అందించారు.

మూడో బహుమతి రూ. 10 వేలను యడ్ల శాయి వైష్ణవి జే. పంగులూరు కైవసం చేసుకోగా జూపల్లి రామయ్య చేతులమీదుగా అందించారు. నాల్గో బహుమతి తేళ్ల అంజయ్య (కొణిదెన) రూ. 5 వేలను కైవసవ చేసుకోగా దాత అంబారెడ్డి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు. పోటీల్లో మండలపార్టీ కన్వీనర్ చింతల పేరయ్య, స్థానిక నేతలు పాల్గొన్నారు.



బహుమతులు పంపిణీ చేస్తున్న కృష్ణచైతన్య

ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులే

పర్చూరు: చెరుకూరు గ్రామంలో జెడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని సహకార మార్కెటింగ్ రాష్ట్ర ప్రధాన సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం చెరుకూరు జెడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి అల్యుమినీ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని పాఠశాలను అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని బ్రహ్మానందరెడ్డి అన్నారు. దాత నాగుబడి అరుణ పుష్పగుచ్ఛంతో పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రొఫెసర్ విజయ్‌కుమార్, ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, పాలేటి సింగయ్య, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, పంబి సదానందరెడ్డి పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996–97 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.

బల్లికురవ: మండలంలోని పెద అంబడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా 1997 పదోతరగతి బ్యాచ్ 67మంది పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలలో సమావేశమయ్యారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు జే. నారాయణరావు, సాంబశివారెడ్డి, సాంబయ్య, ఆదాం షరీఫ్, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డిలను ఘనంగా సత్కరించారు.



దాత అరుణకు అభినందనలు తెలుపుతున్న పూర్వ విద్యార్థులు

ముగిసిన ఏఈఎల్సీ మహిళల రాష్ట్ర సభలు

చీరాల రూరల్: స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమైన 38వ ద్వివార్షిక ఆంధ్ర ఇవాంజిలికల్ సావార్తిక మహిళల మహాసభలు మూడో రోజు శనివారంతో ముగిశాయి. ఈ సభలకు రాష్ట్రంలోని అన్ని సంఘా నుంచి పాస్టర్లు, మహిళా క్రైస్తవ విశ్వాసులు ఐదు వేలకు మందికిపైగా హాజరయ్యారు. దీంతో చర్చి ప్రాంగణం విశ్వాసులతో పాటు వాహనాలతో నిండిపోయింది. మూడు రోజులు ప్రతిరోజు చర్చి పాస్టర్లు రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కేరి, పిల్లి దేవదాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఆహ్వానించిన దైవజనులు ఏఈఎల్సీ మోటరేటర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ కెఎఫ్. పరదేశిబాబు, మహిళా విభాగం చైర్ పర్సన్ కె. ఆశా కిరణ్ పరదేశిబాబు, హైద్రాబాద్‌కు చెందిన డాక్టర్ సిహెచ్. భాగ్యలతా జోసఫ్, విజయవాడకు చెందిన దైవజనురాలు సుజాతరాయ్ దేవుని వాక్య సందేశాలు అందించారు. మహిళలు తమ రోజువారి కార్యక్రమాలతో పాటు దేవుని యందు భయభక్తులతో మెలగాలని ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలని సూచించారు. సభలకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్, ట్రెజరర్ ఎరిచర్ల రమేష్ బాబు, పీసీసీ, ఎల్‌సీసీ, మహిళా సమాజం వారు అన్ని సౌకర్యాలను కల్పించారు. సమావేశాల్లో సంఘ ఉపాధ్యక్షుడు కేవీ. ప్రసన్నకుమార్, సెక్రటరి చిన్నం కిషోర్ బాబు, రైట్ రెవరెండ్ సామ్యూల్ రాజు, బి. ఆనంద్ కుమార్, కె. రత్నమోహన్



వాక్య సందేశం ఇస్తున్న డాక్టర్ పరదేశీబాబు

అంజన్నకు వెండి గద బహూకరణ

అద్దంకి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి ఒంగోలుకు చెందిన మన్నం వెంకట శేషయ్య, జ్యోతి దపంతులు వెండి గదను శనివారం బహూకరించారు. 970 గ్రాముల బరువుతో రూ.80 వేలు విలువ కలిగిన గదను దాతలు ఆలయ ఏసీ సుభద్రకు అందజేశారు.



వెండి గదను ఏసీకి అందజేస్తున్న దాతలు

వైభవంగా రంగనాథ స్వామి కల్యాణం

వేటపాలెం: అణుమల్లిపేటలోని వేంచేసియున్న రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానం ప్రాంగణలో భోగి పండుగను పురస్కరించుకొని గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిరుమలకు చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు.

మేదరమెట్ల/చినగంజాం/మార్టూరు: మండల కేంద్రమైన చినగంజాం, మార్టూరు, మేదరమెట్లలో శ్రీదేవిభూదేవి సమేత భావన్నారాయణ స్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహించారు.



మేదరమెట్లలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు